https://www.sreechakranews.com

# శ్రీచక్ర








సంపుటి 10 | సంచిక : 188 | కర్నూలు | శనివారం 15- 11 - 2025

SREECHAKRA TELUGU DAILY

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ... మన ఆత్మలను కదిలించలేదు



ఢిల్లీ కారు పేలుడు ఘటనపై

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన

ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య

ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిగతా 2లో

## మన దగ్గర అలాంటి ప్రతిభ లేదు



హెచ్-1బీ వీసా విధానాన్ని సమర్థించిన డొనాల్డ్ ట్రంప్

కొన్ని పరిశ్రమలకు విదేశీ ప్రతిభ ఎంతో అవసరమని వ్యాఖ్య

ట్రంప్ ప్రభుత్వమే హెచ్-1బీపై కఠిన చర్యలు తీసుకుంటున్న వేళ ప్రాధాన్యత సంతరించుకున్న వ్యాఖ్యలు

'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' పేరుతో 175 సంస్థలపై విచారణ చేపట్టిన కార్మిక శాఖ

హెచ్-1బీ వీసా విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓవైపు ఆయన ప్రభుత్వం ఈ వీసాలపై కఠిన చర్యలు తీసుకుంటుండగా, మరోవైపు దేశంలోని కొన్ని పరిశ్రమలకు విదేశీ ప్రతిభ ఎంతో అవసరమని ఆయన చెప్పడం గమనార్హం. అమెరికాకు కొన్ని ప్రత్యేక నైపుణ్యాలు కలిగిన నిపుణులు అవసరమని, వారిని విదేశాల నుంచి తీసుకురావాల్సిందేనని స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన మిగతా 2లో

### ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి రంగమే

# అత్యంత కీలకం

**క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ అందుబాటులోకి రానుంది**

**మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి**

**సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకుంది**

**ఏపీ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది**

ప్రస్తుతం ప్రపంచంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి రంగమే అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

ఆయన విశాఖ నోవాటెల్ వేదికగా జరుగుతోన్న ఇండియా-యూరప్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధిలో భారత్, యూరోప్ మరింత సమర్థంగా కలసి పనిచేయాలని ఆకాంక్షించారు.


ప్రపంచ వ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టి స్తున్నాయని అన్నారు.

క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నమవుతోందని తెలిపారు.

గ్లోబల్ వార్మింగ్ వల్ల ఒకేచోట 40 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు వచ్చాయన్నారు.

అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలన్నారు.

ఈ భేటీకి ఫెజి ప్రతినిధులతో సహా సమావేశానికి హాజరైన నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.



గ్లోబల్ వార్మింగ్ వల్ల ఒకేచోట 40 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు వచ్చాయన్నారు. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలన్నారు. భవిష్యత్తులో రాబోయే ఉపద్రవాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కవుట్ చేస్తోందని అన్నారు.

ప్రస్తుతం ప్రపంచంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి రంగమే అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన విశాఖ నోవాటెల్ వేదికగా జరుగుతోన్న ఇండియా-యూరప్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీకి ఫెజీ ప్రతినిధులతో సహా సమావేశానికి హాజరైన నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన మిగతా 2లో

## శ్రీనగర్‌లో భారీ ఉగ్రవాద కుట్రను భగ్నం చేసిన పోలీసులు

« సాధారణ పోస్టర్‌తో కుట్రను పసిగట్టిన తెలుగు ఐపీఎస్ సందీప్ చక్రవర్తి

« దేశవ్యాప్తంగా విస్తరించిన వైట్ కాలర్ టెర్రర్ ముఠా గుట్టురట్టు

« కర్నూలుకు చెందిన సందీప్ ప్రస్తుతం శ్రీనగర్ సీనియర్ ఎస్పీగా విధులు

« ఇప్పటికే ఆరుసార్లు రాష్ట్రపతి శౌర్య పతకం అందుకున్న ధీశాలి




**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** శ్రీనగర్‌లోని ఓ వీధిలో కనిపించిన ఒక సాధారణ పోస్టర్.. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఓ భారీ ఉగ్ర కుట్రకు దారితీసింది. ఆ కుట్రను తన అసాధారణ పరిశీలనతో పసిగట్టి, దానిని భగ్నం చేయడంలో కీలక పాత్ర పోషించారు మన తెలుగు తేజం, ఐపీఎస్ అధికారి డాక్టర్ జీవి సందీప్ చక్రవర్తి. కేవలం ఒక హెచ్చరిక పోస్టర్ ఆధారంగా లోతైన దర్యాప్తు జరిపి, దేశవ్యాప్తంగా విస్తరించిన వైట్ కాలర్ టెర్రర్ నెట్‌వర్క్‌ను ఆయన బృందం ఛేదించింది. పోస్టర్‌తో మొదలైన దర్యాప్తు ఈ ఏడాది అక్టోబర్ 19న శ్రీనగర్‌లోని నౌగామ్ ప్రాంతంలో భద్రతా దళాలను హెచ్చరిస్తూ జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థ పేరుతో కొన్ని పోస్టర్లు వెలిశాయి. చాలామంది దీనిని తేలిగ్గా తీసుకున్నప్పటికీ, శ్రీనగర్ సీనియర్ ఎస్పీగా పనిచేస్తున్న సందీప్ చక్రవర్తి మాత్రం దానిని తీవ్రంగా పరిగణించారు. ఆ పోస్టర్ల వెనుక పెద్ద కుట్ర దాగివుండొచ్చని అనుమానించి, వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జమ్మూకశ్మీర్ పోలీసులు హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసుల సహకారంతో ఫరీదాబాద్, సహరాన్‌పూర్‌లలో విస్తృత సోదాలు నిర్వహించారు. వందలాది సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దర్యాప్తులో విదేశీ హ్యాండ్లర్లతో సంబంధాలున్న డాక్టర్లు, నిపుణులు, విద్యార్థులతో కూడిన ఓ వైట్ కాలర్ ఉగ్రవాద వ్యవస్థ బయటపడింది. జైషే మహమ్మద్ (జేమ్), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (అగుహ్) వంటి నిషేధిత సంస్థలతో సంబంధం ఉన్న ఈ ముఠాను పోలీసులు విజయవంతంగా ఛేదించారు. వారి నుంచి కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆయుధాలు, ఐఈడీల తయారీకి వాడే సామగ్రిని భారీగా స్వాధీనం చేసుకున్నారు. కర్నూలు బిడ్డ.. కశ్మీర్‌లో ధీశాలి. సందీప్ చక్రవర్తి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు నగరానికి చెందినవారు. ఆయన తల్లిదండ్రులు రిటైర్డ్ డాక్టర్ జీవీ రామగోపాల్‌రావు, పీసీ రంగమ్మ. కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన సందీప్, తొలి ప్రయత్నంలోనే 2014 సివిల్స్‌లో ఐపీఎస్‌కు ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం శ్రీనగర్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా వంటి అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేసి విద్రోహ శక్తుల ఏరివేతలో తనదైన ముద్ర వేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఇప్పటివరకు ఆరుసార్లు రాష్ట్రపతి శౌర్య పతకం, నాలుగుసార్లు జమ్మూకశ్మీర్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ పురస్కారాలు అందుకున్నారు. ఈ విజయంపై సామాజిక మాధ్యమాల్లో సందీప్ పేరు మార్మోగిపోతున్నప్పటికీ, ఆయన తల్లిదండ్రులు మాత్రం తమ కుమారుడి భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో వందలాది మంది అధికారుల కృషి ఉందని, ఇంతటి ప్రచారం అతని భద్రతకు ప్రమాదమని వారు అభిప్రాయపడుతున్నారు.

### గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో

# రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది

**20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం: మంత్రి డోలా**

విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

కూటమి పాలనతో రాష్ట్ర అభివృద్ధిలో నూతన అధ్యాయం మొదలైందని అన్నారు.




విశాఖ సీఐఐ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

### చంద్రబాబు దర్శకత్వంలో

# "క్రెడిట్ చోరీ స్కీమ్" చాలా బాధాకరం

**మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అద్భుతం**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ తీవ్ర విమర్శలు

'క్రెడిట్ చోరీ స్కీం' అద్భుతంగా నడుస్తోందంటూ ఎద్దేవా

వైసీపీ హయాంలో కట్టిన ఇళ్ల క్రెడిట్ కొట్టేస్తున్నారని విమర్శ

ఇతరుల కష్టాన్ని చెప్పుకునేవాడు నాటకాల రాయుడు అని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య 'క్రెడిట్' వార్ తీవ్రస్థాయికి చేరింది. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇరు పక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో మిగతా 2లో

## భక్తుల ఇబ్బందులను పట్టించుకోరా..?



8 కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవల రుసుమును భారీ పెంచడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.

8 కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొదట మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. మిగతా 2లో

### పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు

# అండగా ఉన్నారు

పాలకవీడు మండలం అంటేనే కాంగ్రెస్ కు కంచుకోట అని, కష్టకాలంలో నాకు అండగా ఉన్న ప్రజలందరికీ కృతజ్ఞుడని... మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తానని..ఇంకా ఈ ప్రాంతానికి కావాల్సిన అభివృద్ధి అంతా చేస్తానని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.

గిరిజనులు ఎక్కువగా ఉండే పాలక వీడు మండలం లో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు.

**పేదలు కడుపు నిండా తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం**

**20 రోజుల్లో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు ప్రారంభం**

**పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతాం**

**డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తాం**



పాలకవీడు మండలం అంటేనే కాంగ్రెస్ కు కంచుకోట అని, కష్టకాలంలో నాకు అండగా ఉన్న ప్రజలందరికీ కృతజ్ఞుడని... మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తానని..ఇంకా ఈ ప్రాంతానికి కావాల్సిన అభివృద్ధి అంతా చేస్తాఖనని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలకవీడు మండలంలోని, మూసి ఒడ్డు సింగారం గ్రామంలో రూ. 01.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుంచి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం మిగతా 2లో

## హైకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళ్తాం




V ఈ రోజుల్లో రిగ్గింగ్ చేయడానికి సాధ్యపడదని.. అలా చేయడానికి పాత జమానా కాదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

V కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ రోజుల్లో రిగ్గింగ్ చేయడానికి సాధ్యపడదని.. అలా చేయడానికి పాత జమానా కాదని టీపీసీసీ మిగతా 2లో

## ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ... మన ఆత్మలను కదిలించలేదు



ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరపున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు.ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## మన దగ్గర అలాంటి ప్రతిభ లేదు



ఒక ఇంటర్వ్యూలో ట్రంప్‌ను హెచ్-1బీ వీసాలపై ప్రశ్నించారు. మీ ప్రభుత్వం ఈ వీసాలకు ప్రాధాన్యత తగ్గిస్తోందా అని అడగ్గా, ఆయన బదులిస్తూ "దేశంలోకి ప్రతిభను తీసుకురావాల్సిందే" అని అన్నారు. ఇంటర్వ్యూ చేస్తున్న లారా ఇంగ్రహమ్ "మన దగ్గర చాలా ప్రతిభ ఉంది" అనగా, ట్రంప్ వెంటనే "లేదు, మన దగ్గర లేదు" అని బదులిచ్చారు.' 'నిరుద్యోగ జాబితాలో ఉన్న ఒకరిని తీసుకొచ్చి, ఫ్యాక్టరీలో క్షిపణులు తయారు చేయమని చెప్పలేం కదా? కొన్ని నైపుణ్యాలు మన దగ్గర లేవు. ప్రజలు నేర్చుకోవాలి" అని ట్రంప్ వివరించారు.అయితే, సెప్టెంబర్‌లో ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసాలపై కఠిన నిబంధనలు విధిస్తూ ఒక ప్రకటన జారీ చేసింది. దరఖాస్తు రుసుమును ఏకంగా లక్ష డాలర్లకు పెంచింది. దీనికితోడు, గత వారంలో అమెరికా కార్మిక శాఖ 'ప్రాజెక్ట్ ఫైర్‌వాల్' పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా హెచ్-1బీ వీసాలను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలపై సుమారు 175 సంస్థలపై విచారణ జరుపుతోంది. "అమెరికన్ల ఉద్యోగాలను కాపాడేందుకు, హెచ్-1బీ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు మా వద్ద ఉన్న అన్ని వనరులనూ ఉపయోగిస్తాం" అని కార్మిక శాఖ కార్యదర్శి లోరీ చావెజ్-డెరెమెర్ తెలిపారు.మరోవైపు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో హెచ్-1బీ వీసాల వినియోగాన్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. విదేశీ వీసాదారుల స్థానంలో ఫ్లోరిడా నివాసితులను నియమించాలని, ఇది చౌక కార్మిక విధానమని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ ప్రభుత్వ విధానాలపై అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్‌తో సహా పలు సంస్థలు కోర్టులో కేసులు వేశాయి. ఐదుగురు చట్టసభ సభ్యులు భారత్-అమెరికా సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ట్రంప్‌కు లేఖ రాశారు.ఇదిలా ఉండగా... 2024లో జారీ అయిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 70 శాతానికి పైగా భారతీయులే పొందారు. అమెరికాలో నైపుణ్యం కలిగిన వలసదారుల్లో భారతీయుల సంఖ్య ఎక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.

## హైకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళ్తాం

చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.గాంధీభవన్‌లో మీడియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్‌కు పాల్పడిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు ఆయన సమాధానం ఇచ్చారు. తెలంగాణలో మరోసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పదేళ్లు కాంగ్రెస్ సర్కారుకు ఎలాంటి ఢోకా లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని తెలిపారు. ప్రచారంలో మంత్రులతో పాటు ఇంచార్జ్ బాధ్యతలు తీసుకున్న ప్రతీ ఒక్కరూ బాగా పని చేశారని కితాబిచ్చారు. అయితే, పోలింగ్ పర్సంటెజ్ పెరిగి ఉండాల్సిందని.. పట్టణ ప్రజలు, యువత ముందుకు వచ్చి ఓటు వేయాల్సి ఉండే అంటూ కామెంట్ చేశారు. ఈ రోజుల్లో రిగ్గింగ్ చేయడం పాజిబుల్ కాదని.. ఇదేమి పాత జమానా కాదని కొట్టిపడేశారు. ఓడిపోతున్నామనే బాధతో బీఆర్ఎస్ వాళ్లు మాట్లాడుతున్నారని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అదే నేడు జూబ్లీహిల్స్‌లో తమ పార్టీ అభ్యర్థికి ప్లస్ పాయింట్‌గా మారిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ (లో పాజిటివ్ వేవ్ కనిపిస్తుందని.. మళ్లీ వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. లోకల్ బాడీ ఎన్నికలు కూడా త్వరలోనే జరగబోతున్నాయని.. హైకోర్టు ఆదేశాల మేరకు ముందుకెళ్తామని అన్నారు. మరోసారి ఏఐసీసీ పెద్దలతో మాట్లాడి.. ఆ విషయంపై స్పష్టత ఇస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని అనుకున్నామని.. కానీ కేంద్రంలోని బీజేపీ అడుగడుగునా అడ్డు పడుతోందన్నారు. ఇక కేబినెట్ విస్తరణ, మార్పుల విషయం అధిష్టానం చూసుకుంటుందని తెలిపారు. మరోవైపు డీసీసీ అధ్యక్షుల ప్రకటన ఏ క్షణమైన రావొచ్చన్నారు. ఇక సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ ఫేక్ సర్వేలతో టెంపరరీ గేమ్ ఆడుతోందని అన్నారు. తనకు పదవి కావాలని ఏ రోజూ అడిగింది లేదని స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ గెలుస్తుందనే నమ్మకం ఉందని.. త్వరలోనే 'ఓట్‌చోరీ'పై కమిటీ వేయనున్నట్లుగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## భక్తుల ఇబ్బందులను పట్టించుకోరా..?

కొండగట్టు దేవస్థానంలో ఆర్జిత సేవల రుసుమును భారీ పెంచడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఇవాళ ఓ ప్రకటనను విడుదల చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మొదట మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ఆలయ అభివృద్ధిని విస్మరించడమే కాకుండా ఆర్జిత సేవా రుసుము పేరుతో అడ్డగోలుగా ధరలు పెంచడమేంటని ప్రశ్నించారు. అనంతరం ఆయన దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి..ఆర్జిత సేవా రుసుము పెంపుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భక్తులు ఇబ్బందుకులను పట్టించుకోరా.. అని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఆర్జిత సేవా రుసుమును తగ్గించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు

పాలకవీడు ప్రజలు కష్టకాలంలో నాకు అండగా ఉన్నారు గ్రామంలో రూ. 03.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టే తండా గ్రామంలో రూ. 03.50 కోట్లతో బెట్టె తండా నుంచి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలక వీడు మండలం లో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కె.నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు, పీఆర్ ఈ ఈ వెంకటయ్య, టిజిఎస్ పీడిసియల్ డిఈ వెంకటకిష్టయ్య, సీఐ చరమందరాజు, తహసీల్దార్ కమలాకర్ ఎంపీడీఓ లక్ష్మి మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ మండల పార్టీ అధ్యక్షులు ఎన్.వి సుబ్బారావు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నరసింహారావు బైరెడ్డి జితేందర్ రెడ్డి పిడమర్తి ప్రేమ్ కుమార్ సైదా నాయక్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.ప్రజల మేలు కోరి పేద వారు కడుపు నిండా తినేలా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గడ్డిపల్లి, పొనుగోడు గ్రామాల్లో పలు రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంట్ అందజేస్తున్నామని, త్వరలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.గడ్డిపల్లి గ్రామంలో గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వరకు 8.28 కోట్లతో బీటీ డబల్ రోడ్డు నిర్మాణ పనులకు, పొనుగోడు గ్రామంలో పొనుగోడు పాత బస్టాండ్ నుంచి మెయిన్ రోడ్ వరకు 50 లక్షల రూపాయలతో నిర్మించే 700 మీటర్ల రోడ్డుకు, పొనుగోడు గ్రామం నుండి అప్పన్నపేట వరకు 3.15 కోట్ల రూపాయలతో 4.5 కి. మీ.ల బీటీ రోడ్డు నిర్మాణానికి,మల్లయ్యగూడెం గ్రామం లో మల్లయ్య గూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు 70 లక్షలతో నిర్మించే బి టి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం గరిడేపల్లి మండల కేంద్రం లో గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 15.5 కి. మీ దూరాన్ని 30 కోట్ల రూపాయలతో నిర్మించిన డబులు బి టి రోడ్ ను ప్రారంభించారు.30 కోట్లతో నాణ్యత తో గరిడేపల్లి - అలింగాపురం రోడ్డు నిర్మించామని, రైతులు ట్రాక్టర్స్ వీల్స్ తో రోడ్డు పై వెళ్లకుండా ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని అన్నారు.అంతే కాకుండా గరిడేపల్లి మండలంలో 200 కోట్లతో గడ్డిపల్లి లో యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ స్కూల్, కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిని,గరిడేపల్లి మండల్లాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు పొనుగోడు చెరువులో ఉచిత చేపల పంపిణి పథకాన్ని ప్రారంభించి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేసారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,ఆర్ %డ% బి ఈ ఈ సీతారామయ్య, పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, డి ఈ రమేష్, మత్స్యశాఖ అధికారి నాగులు నాయక్,తహసీల్దార్ కవిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పయిడిమర్రి రంగనాథ్, మాజీ జడ్పీటీసీ లు బచ్చలకురి మట్టయ్య, పెండెం శ్రీనివాస్ గౌడ్, బచ్చలకురి కృష్ణ ప్రసాద్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.నీరు తగ్గిన వెంటనే 15-20 రోజుల్లో పునరుద్ధరణ కోసం అవసరమైన పరీక్షలు మొదలు పెడతామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనుల పురోగతిని అంచనా వేయడానికి కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి)తో సమన్వయంపై మంత్రి ఉత్తమ్ ఇవాళ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్.. సీడబ్ల్యూసీ, సీడబ్ల్యూపీఆర్ఎస్ పర్యవేక్షణలో బ్యారేజీల పునరుద్ధరణ చేపడతామని, విజిలెన్స్, న్యాయకమిషన్ ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆధారంగా చర్యలు ఉంటాయన్నారు.డిజైన్, క్వాలిటీ లోపాలపై నివేదికల ఆధారంగా ముందుకు వెళ్తామని చెప్పారు. పరీక్షలు పూర్తయ్యాక సీడబ్ల్యూసీ ఆమోదంతో పనులు మొదలు పెడతామన్నారు. బ్యారేజీల మరమ్మతు ఖర్చు కాంట్రాక్టర్లదేనని ఈ సందర్భంగా ఉత్తమ్ స్పష్టం చేశారు. ప్రతి ఇరిగేషన్ ప్రాజెక్టులో ప్రజల డబ్బు ఉందని ప్రతి ప్రాజెక్టులో పారదర్శకత సాంకేతిక సమగ్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయ, ఇంజినీరింగ్ స్థాయిలో జరిగిన తప్పిదాల వల్లే కాళేశ్వరంలో నష్టం జరిగిదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు సమ్మక్క సారక్క ప్రాజెక్ట్, సీతమ్మసాగర్, సీతారామసాగర్, మోదికుంట వాగు, చనక-కొరట, చిన్న కాళేశ్వరం వంటి పలు ప్రాజెక్టుల పురోగతిని కూడా ఈ సందర్భంగా మంత్రి సమీక్షించారు. %జఔజ% టెక్నికల్ అడ్వైజరీ కమిటీ ఆమోదాలు త్వరితగతిన పొందాలని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో %చీూజ% పై సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి రంగమే అత్యంత కీలకం

ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటరాక్షన్ సెషన్‌లో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సుస్థిరాభివృద్ధిలో భారత్, యూరోప్ మరింత సమర్థంగా కలసి పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయని అన్నారు. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నమవుతోందని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ వల్ల ఒకేచోట 40 సెం.మీ. వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు వచ్చాయన్నారు. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలన్నారు. భవిష్యత్తులో రాబోయే ఉపద్రవాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కవుట్ చేస్తోందని అన్నారు. త్వరలోనే ఏపీ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుందని.. రాష్ట్రానికి వివిధ దేశాల నుంచి వస్తున్న డేటా సెంటర్లకు గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తామని అన్నారు.టెక్ దిగ్గజం గూగుల్ విశాఖలో రూ.50 వేల కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకుంటున్నట్లుగా ఆయన వెల్లడించారు. విశ్వ వ్యాప్తంగా ఐటీ ఫీల్డ్‌లో ఎక్కడి వెళ్లినా భారతీయులే లీడ్ చేస్తున్నారని తెలిపారు. ఇక అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ అందుబాటులోకి రానుందని అన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే ఎంఎన్‌సీ కంపెనీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని అన్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఏపీ ముందు ఉందని, భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు రానున్నాయని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ముందుకెళ్తున్నామని. రాష్ట్రంలోని అన్ని పోర్టులను రైల్వే లైన్లకు లింక్ చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఏపీలో యువత టెక్నికల్ స్కిల్స్‌కు కొదవ లేదని కితాబిచ్చారు. కొత్త ఆలోచనలతో వినూత్న ఆవిష్కరణలు చేసే వారికి ప్రోత్సాహకాలు అందించి ప్రభుత్వం నుంచి వారికి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఏపీలో ప్రపంచంలోని అన్ని కంపెనీలు పెట్టుబడి పెట్టవచ్చని.. 45 రోజుల్లోనే అన్ని పర్మిషన్లు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం చంద్రబాబు అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో 3 లక్షల ఇళ్ల గృహ ప్రవేశాలకు శ్రీకారం చుట్టారు. అర్హులైనవారికి ఇళ్ల తాళాలను అందజేశారు.హేమలత, షేక్ ముంతాజ్ బేగంలకు ఇళ్ల తాళాలను అందజేసి, గృహప్రవేశాలు చేశారు. అనంతరం ప్రజా వేదిక వద్ద లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. త్వరలోనే మిగతా ఇళ్లను కూడా పూర్తి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు అంటే నాలుగు గోడలు కాదని, భవిష్యత్తుకు భద్రత అని తెలిపారు. తొలిసారి పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. కూడు, గూడు, గుడ్డ నినాదంతో పుట్టిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఈరోజు తన జీవితంలోనే చాలా ఆనందకరమైన రోజని తెలిపారు. ఒక్కరోజే 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. నిన్న కనిగిరిలో 97 పరిశ్రమలకు పునాది వేశామని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామిక వేత్త తయారుకావాలని సూచించారు. వైసీపీ పాలనలో నివాసానికి యోగ్యం కాని ప్రదేశాల్లో స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకను కూడా పందికొక్కుల్లా దోచుకున్నారని దుయ్యబట్టారు. కానీ కూటమి ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి ఇళ్లను అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. ముస్లింలకు సైతం అందరితో సమానంగా ఇళ్లను కేటాయిస్తామన్నారు. వచ్చే ఏడాది ఉగాది నాటికి రాష్ట్రంలో 5.90 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తామన్నారు. 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు.గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు.పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించాం.

# గత 5 ఏళ్ల వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది

గత 5 ఏళ్ళ వైసీపీ అరాచక పాలనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి పాలనతో రాష్ట్ర అభివృద్ధిలో నూతన అధ్యాయం మొదలైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. ఊహించినదానికంటే ఎక్కువగా పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లోనే చంద్రబాబు, లోకేష్ కృషితో ఇప్పటి వరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, పెట్టుబడిదారుల్లో ఒక నమ్మకం, విశ్వాసం కలిగించారన్నారు. రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గూగుల్ సంస్థ దేశంలోనే తొలిసారి డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారంటే ఇది రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు. లోకేష్ శ్రమకు ఫలితంగా, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో మంత్రి లోకేష్ ది కీలక పాత్ర అని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు.రేపు, ఎల్లుండి జరగబోయే సీసీఐ పార్టనర్షిప్ సమ్మిట్ రాష్ట్ర రూపురేఖలు మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర జీడీపీని పెంచడంలో దోహదం చేస్తుందన్నారు. వేగంగా బిజినెస్ చేయాలనుకునే వారు ఏపీని గమ్యస్థానంగా ఎంచుకుంటున్నారు. పెట్టుబడులన్నీ గ్రౌండ్ అయ్యే విధంగా కాలానుగుణ కార్యాచరణ కూడా చేపడతామని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు పరిశ్రమలకు భూములిస్తుంటే వైసీపీ దుర్మార్గపు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. వారి హయాంలో అన్ని భూ కబ్జాలు.. భూ దోపిడీలే అంటూ వ్యాఖ్యలు చేశారు.

# చంద్రబాబు దర్శకత్వంలో "క్రెడిట్ చోరీ స్కీమ్" చాలా బాధాకరం

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు విజయవంతంగా "క్రెడిట్ చోరీ స్కీం" నడుపుతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.పేదల ఇళ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం వాస్తవాలను పక్కనపెట్టి, తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని జగన్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "చంద్రబాబు గారూ.. మీ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుంది. ఇతరుల కష్టాన్ని తన గొప్పతనంగా చెప్పుకునేవాడు నాయకుడు కాదు. నాటకాల రాయుడు అంటారు" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, నిర్మాణం ప్రారంభించిన ఇళ్లనే ఇప్పుడు తామే కట్టేశామంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జగన్ విమర్శించారు. "గత 18 నెలల్లో పేదలకు ఒక్క గజం స్థలం సేకరించలేదు, ఒక్క సెంటు స్థలం ఇవ్వలేదు, ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన స్థలాల్లో, మేం శాంక్షన్ చేయించిన ఇళ్లనే పట్టుకుని 'అన్నీ మేమే కట్టేశాం' అని పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఈ క్రెడిట్ చోరీ హేయంగా ఉంది" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రారంభించామని చెబుతున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటి పట్టా కూడా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వలేదని జగన్ స్పష్టం చేశారు. "ఆ ఇళ్లలో 1,40,010 ఇళ్లు మా హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నాయి. మరో 87,380 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు, 66,845 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నవి కూడా మా హయాంలో మొదలైనవే. ఇవి కాకుండా అక్టోబర్ 12, 2023న ఒకేరోజు 7,43,396 ఇళ్ల గృహప్రవేశాలతో మా ప్రభుత్వం చరిత్ర సృష్టించింది" అని జగన్ గుర్తుచేశారు.తమ హయాంలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలిచ్చి, 21.75 లక్షల ఇళ్లు శాంక్షన్ చేశామని జగన్ తెలిపారు. మిగిలిన 10 లక్షల ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాల్సింది పోయి, ఆ ఖాళీ స్థలాలను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. "ఒకరి కష్టాన్ని, ఒకరి ఐడియాను మీదిగా చెప్పుకోవడంలో, చివరికి పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవడంలో మీకు మీరే సాటి" అంటూ విమర్శించారు. తన పోస్టుకు చ%జతీవసఙజప్త్రశీతీదీఱఎబ% అనే హ్యాష్‌ట్యాగ్‌ను జోడించి చంద్రబాబుపై తన పోరాటాన్ని సోషల్ మీడియాలో ఉధృతం చేశారు.మాజీ సీఎం జగన్ .. సీఎం చంద్రబాబు నాయుడిపై తీవ్ర ఆరోపణలు చేస్తూ ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు.అందులో "చంద్రబాబు.. మీ కథ, స్క్రిప్ట్, ప్లే, దర్శకత్వంలో నడిచే "క్రెడిట్ చోరీ స్కీమ్" చాలా బాధాకరం. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సిన 18 నెలల కాలంలో ఒక గజం స్థలం కూడా సేకరించకుండా, ఒక్కరికి ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వకుండా, ఒక్క పైసా ఖర్చు చేయకుండా, ఒక్క ఇల్లు మంజూరు చేయకుండా మీరు ప్రాచుర్యం చేసే ఈ దృష్టాంతం అశోభనీయమే. గత ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన ఇళ్ల స్థలాలు, శాంక్షన్లపై నిర్మిస్తోంది అనే వాస్తవాలు కళ్లకు కనిపిస్తున్నప్పటికీ కూడా "ఇవి మనమే చేశాం" అంటూ పచ్చి అబద్ధాలను ప్రచారం చేయడం, ఇతరుల కష్టాన్ని మీ గొప్పతనంగా చూపుతూ క్రెడిట్ కొట్టివేయడం.. రాజకీయ నాయకునికే కాక నాటక రచయితకు సరిపడే పనే.మీరు ఇచ్చారు అంటుకునే 3,00,092 ఇళ్లలో ఒక్క ఇలిపట్టా కూడా మీరు ఇవ్వలేదని నిజం. ఆందులో 1,40,010 ఇళ్లు మా హయాంలో పూర్తి కావొచ్చిన దశలో, 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకు కట్టబడ్డవి, మిగతా 66,845 ఇళ్లు మా హయాంలో నిర్మాణంలోనే ఉన్నాయి. అక్టోబర్ 12, 2023న మా ప్రభుత్వం ఒకేసారి 7,43,396 ఇళ్లలో గృహప్రవేశాలు నిర్వహించింది.


# పెట్టుబుడుల సదస్సుపై జగన్ బ్యాచ్ చేసే విషప్రచారాన్ని ఉపేక్షించం

విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. దాదాపు 3,500 మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. భద్రత విషయంలో ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని తేల్చిచెప్పారు.సదస్సుకు హాజరయ్యే ప్రతి వీఐపీ విమానాశ్రయంలో అడుగుపెట్టినప్పటి నుంచి తిరిగి వారి గమ్యస్థానాలకు చేరేంత వరకు పూర్తిస్థాయి రక్షణ కల్పించే బాధ్యతను పోలీసు శాఖ తీసుకుందని అనిత వివరించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుళ్ల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పూర్తి అప్రమత్తత ప్రకటించామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.తీవ్రవాదంతో పాటు "రాజకీయ ఉగ్రవాదం" పైనా తమ ప్రభుత్వం సీరియస్‌గా ఉందని మంత్రి అనిత వ్యాఖ్యానించారు. విశాఖ సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాన్ని ఉపేక్షించేది లేదని ఆమె తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీసే ఇలాంటి చర్యలను కఠినంగా అణచివేస్తామన్నారు.గతంలో వలసలకు కేంద్రంగా ఉన్న ఉత్తరాంధ్ర, ఇప్పుడు పెట్టుబడులతో వలస వచ్చేవారికి గమ్యస్థానంగా మారుతోందని మంత్రి అనిత హర్షం వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన కంపెనీలు ఇప్పుడు తిరిగి వస్తున్నాయంటే దానికి "బ్రాండ్ సీబీఎన్", మంత్రి నారా లోకేశ్ కృషి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పట్టుదలే కారణమని ఆమె కొనియాడారు. వారి సమష్టి కృషితోనే రాష్ట్రానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయని తెలిపారు.విశాఖ పెట్టుబడుల సదస్సుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం ఏబీఎన్ - ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. దాదాపు 3500 మంది పోలీసులతో పటిష్ట భద్రత చేపట్టామన్నారు. సదస్సుకు వచ్చే ప్రతీ వీఐపీ విమానాశ్రయంలో దిగిన దగ్గర నుంచి తిరిగి వారి గమ్యస్థానానికి చేరే వరకూ రక్షణ బాధ్యత తామే తీసుకున్నామన్నారు. భద్రత విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎక్కడా రాజీపడే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా రాష్ట్రమంతటా పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని తెలిపారు.తీవ్రవాదంతో పాటు రాజకీయ ఉగ్రవాదంపైనా ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. భాగస్వామ్య సదస్సుపై జగన్ బ్యాచ్ సోషల్ మీడియాలో చేసే విష ప్రచారాన్ని ఉపేక్షించమని మండిపడ్డారు. ఒకప్పుడు వలసలు వెళ్లే ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్రకు ఇప్పుడు అంతా వలస వచ్చే ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఒకప్పుడు రాష్ట్రం నుంచి పారిపోయిన కంపెనీలు తిరిగి వస్తున్నాయంటే దానికి కారణం బ్రాండ్ సీబీఎన్, మంత్రి లోకేశ్ కృషి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదల అని పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు.

శ్రీచక్ర

శనివారం 15- 11 - 2025

# భీమిరెడ్డి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**మార్కాపురం నవంబర్ 14 శ్రీ చక్ర:** మార్కాపురం పట్టణంలో భీమిరెడ్డి నాగేశ్వర రెడ్డి,పద్మావతి గ కుమార్తె డాఎమౌనిక వివాహ ముహూర్తపు కార్యక్రమంలో పాల్గొని వధువుని ఆశీర్వదించిన

గిద్దలూరుమాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా ఎన్ సి హెచ్ వాటర్ బాటిల్ అధినేత కొంజేటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు.

## నిండునూరేళ్లు.ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి.



**మార్కాపురం నవంబర్ 14 శ్రీ చక్ర:** మార్కాపురం..ప్రముఖ వాటర్ బాటిల్ ఎన్ రిచ్ ఏరియా సేల్స్ మేనేజర్ కొంజేటి వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు పట్టణం లోని అతిథి గ్రాండ్ హోటల్ నందు మాజీ డి ఆర్ యు సి సి మెంబర్,ఎన్ రిచ్ వాటర్ మార్కాపూర్ నియోజకవర్గ డిస్ట్రిబ్యూటర్ ఎమ్.ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం న ఘనంగా జరిగాయి..ముందుగా కొంజేటి వెంకటేశ్వర్లు చేత కేక్ కట్ చేపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఎమ్.ఎన్ రెడ్డి మాట్లాడుతూ కొంజేటి వెంకటేశ్వర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.. ఆయన జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు.. ఈ వేడుకల్లో శ్రీనివాస్ యాదవ్ షేక్ అన్వర్ హుస్సేన్, విడుదల నవీన్ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.





**మార్కాపురం నవంబర్ 14 శ్రీ చక్ర:** మార్కాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి, ఏ వన్ ఏ వన్ గ్లోబల్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ ...మార్కాపురం డివిజన్ ఉపవిద్యాశాఖధికారి మామిళ్ళపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా షంషీర్ అలీ బేగ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఉజ్వల భవిష్యత్తును పొందాలని తెలియజేశారు. మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాస రెడ్డి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువు ఎంతగానో ఉపకరిస్తుందని, చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని..వనరులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వివిధ రకాల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి.. క్రీడాకారులలో ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులకు ముఖ్య అతిధుల చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని... ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు.. సిబ్బంది.. విద్యార్థులు పాల్గొన్నారు.

# రాయవరం బీసీ కాలనీలో అంగన్వాడి స్కూల్ నందు ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు



**మార్కాపురం నవంబర్ 14 శ్రీ చక్ర:** మార్కాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ గజ్జలకొండ సెక్టార్ పరిధిలోని రాయవరం 519అంగన్వాడీ కా ర్యకర్త కె.విజయ కుమారి గ్రామస్థులల ఆధ్వర్యములో అంగన్వాడీ కేంద్రం నందు నెహ్రూ జయంతి సంధర్భాంగా బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించి పిల్లలకు కంచర్ల నాగభూషణం భవానీ పిల్లల కి కేక్స్ స్వీట్లు అందజేసారు అనతరం పిల్లల కి గేమ్స్ కండక్ట్చేసి బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యకామానికి పిల్లల తల్లిదండ్రులు పాలుగొన్నారు

# ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించండి: కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి,నవంబరు14(శ్రీచక్ర):** నగరంలోని ఫుట్ పాత్ లపై ఉన్న ఆక్రమణలను తొలగించి పాదచారులకు ఇబ్బందులు లేకుండా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారం వేదికలో వచ్చిన పిర్యాదుల మేరకు శుక్రవారం ఉదయం నగరంలోని గరుడ సర్కిల్, రుయా సర్కిల్, జూ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఫుట్ పాత్ లను ఆక్రమించి తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు ఏర్పాటు చేయడంతో పాదాచారులకు ఇబ్బందులు వస్తున్నాయనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. జూ పార్కు వెళ్లే మార్గంలో కూడా టిఫిన్ బండ్లు ఎక్కువయ్యాయని, వారు వ్యర్థాలు రోడ్డు పక్కన పడేస్తున్నారని అన్నారు. దీని వలన వన్యప్రాణులు రోడ్లపైకి వచ్చి మనుషులపై దాడి చేస్తున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్, హెల్త్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పోలీసులతో సమన్వయం చేసుకుని ఫుట్ పాత్ లపై ఉన్న బండ్లు తొలగించాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ గోమతి,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు,డి.ఈ మధు,శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# గూడలి లో రైతులకు యూరియా అందజేత



**ప్రజాశక్తి –కోట :** కోట మండలం గూడలి గ్రామం సచివాలయం ప్రాంగణంలో వాకాడు ఏఎంసీ చైర్పర్సన్ దారా.ప్రమీల చేతుల మీదుగా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతులకు అవసరమైన ఎరువులను సమయానికి అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వాకాడు ఏఎమ్ సీ చైర్మన్ దారా.ప్రమీల పేర్కొన్నారు.అదేవిధంగా రైతులు వ్యవసాయంలో వెనుకబడకుండా, పంట దిగుబడులు పెరగాలనే ఉద్దేశంతో యూరియా పంపిణీని వేగవంతం చేస్తున్నామని తెలిపారు.గ్రామంలోని పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమకు అందించిన యూరియాపై సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పల్లెమల్లు. వెంకటకృష్ణారెడ్డి,బూచి. సుబ్రహ్మణ్యం,ఎంపిటిసి దారా.సురేష్,లక్కు.రఘునాధ్ రెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి,దేవేంద్ర రెడ్డి,కోట వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్,గ్రామ వ్యవసాయ అధికారి సాయి,టీడీపీ నాయకులు దనశేఖర్,విశ్వహిందూ పరిషత్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్ డి ఏ కూటమి విజయం అప్రతిహతం! బీహార్ ఫలితాలే నిదర్శనం

## భారత్ దేశ ప్రజలంతా మోదీ వెంటే..

## రాష్ట్ర బీజేపీ నేత డాక్టర్ ఏలూరి. రామచంద్రారెడ్డి.




**మార్కాపురం నవంబర్ 14. శ్రీ చక్ర:** మార్కాపురం బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు అభివృద్ధి,పారదర్శకత, స్థిరత్వానికి ప్రతీకగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్నే విశ్వసిస్తున్నారని తెలిపారు. మోదీ గారి విధానాలు, దూరదృష్టి, దేశ నిర్మాణంపై ఉన్న నిబద్ధత ప్రజల్లో అపార నమ్మకాన్ని కలిగించాయి. అందుకే ప్రజలు ప్రతిపక్షాలవైపు చూడకుండా, దేశాన్ని ముందుకు తీసుకెళ్లగల శక్తి మోదీగారిలోనే ఉందని మరోసారి తేల్చిచెప్పారు అని పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రజల అభిప్రాయదిశనుమళ్లీనిరూపించాయన్నారు. గతంలో ఆటవిక రాష్ట్రంగా ఉన్న బీహార్, గత 15 సంవత్సరాలుగా ఎన్డీఏ పాలనలో అభివృద్ధిపథంలోదూసుకుపోతుంది. పెద్దఎత్తున నిరుద్యోగాన్ని తగ్గించడం, మౌలిక వసతుల అభివృద్ధి, పరిశ్రమల స్థాపన.. ఇవి అన్నీ కేంద్రం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీల వల్లే సాధ్యమయ్యాయి అని ఆయన వివరించారు. ప్రధాని మోదీ బీహార్ అభివృద్ధిపై చూపిన ప్రత్యేక దృష్టితో పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందడంతోపాటు, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దేశాన్ని వికసిస్తున్న శక్తిగా తీర్చిదిద్దడంలో మోదీ గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తున్నదని, బీహార్ ఫలితాలు ఆ విశ్వాసానికి మరొక ప్రతీకగా నిలిచాయని డాక్టర్ రామచంద్రారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కష్టపడినా ప్రతి కార్యకర్తకు, నాయకుడికి డాక్టర్ ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.

# వాహన యజమానులు జాగ్రత్త గా ఉండండి.



**తిరుపతి,నవంబరు14(శ్రీచక్ర):** దేశవ్యాప్తంగా జరిగే సంఘవిద్రోహక మరియు ఉగ్రవాద కార్యకలాపాలకి ముఖ్యంగా గుర్తుతెలియని వాహనాల్ని ఉపయోగిస్తున్నారు.ఈ సందర్భంలో వాహన యజమానులు వారి వాహనాలు దుర్వినియోగపడకుండా జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. ముఖ్యంగా పాత కార్లు మరియు ఇతర వాహనాలు ఉగ్రవాద కార్యకలాపాలకు గురవుతుండటంపై అప్రమత్తమై జాగ్రత్త వహించవలసిందిగా వాహన యజమానులకు సూచించడమైనది.చాలామంది వాహన యజమానులు వాహనాలు అమ్మిన తర్వాత, వాటి పేర్లు మరల వారి పేరు నుంచి రిజిస్టర్ అయి ఉన్నాయా లేదా అనే విషయం గురించి అవగాహన లేకపోవడం మరియు యాజమాన్య బదలాయింపు జరిగినట్లు తెలుసుకోకపోవటము వలన సమస్యలు ఎదురవుతుండటంతో వాహన యజమానులు అందరినీ జాగ్రత్తగా ఉండమని కోరుతున్నాము.మీ వాహనాలు, మీరు అమ్మిన తరువాత కూడా మీ పేరున ఉంటే, వాటి ద్వారా సంఘవిద్రోహక చర్యలు మరియు ఉగ్రవాద కార్యకలాపాలకు వినియోగపడే అవకాశం ఉంది.రవాణా శాఖ రికార్డులలో యజమానిగా ఎవరి పేరు ఉంటే వారిపై బాధ్యత ఉంటుందని విషయాన్ని గమనించాలి.కావున,మీరు అమ్మిన వాహనాలన్నీ వెంటనే సంబంధిత వాహన రిజిస్ట్రేషన్ అధికారులతో సంప్రదించి,యజమాన్య బదిలీ అయ్యిందో లేదో నిర్ధారించుకోగలరు.బదిలీ చేయని వాహనాల పేరును తక్షణమే బదిలీ చేయించుకోండి.వాహన రిజిస్ట్రేషన్ బదిలీ చేయడంలో సాయం లేదా సమాచారం కావాలంటే, నివేదికకు సమీప ఆర్టీవో కార్యాలయాన్ని సంప్రదించండి.ఈ చర్యలు తీసుకోవడం వల్ల వాహన యజమానులు భవిష్యత్తులో ఆందోళన పడకుండా,వారి వాహనాలు దుర్వినియోగపడకుండా ఆవశ్యకమైన భద్రత తీసుకొన వచ్చును.ప్రజలు మంచి సహకారంతో,బాధ్యతాయుతంగా సరైన చర్యలతోనూ సమాజంలో జరగబోయే కొన్ని దుష్పరిణామాలకు అడ్డుకట్ట వేయవచ్చని,ఎక్కడైనా చిరకాలంగా పార్కింగ్ చేసిన వాహనాల సమాచారం తక్షణము అందించాలని రవాణా శాఖ వారు కోరడమైనది. సమాజంలో జరిగే నేర కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా సహకరించాలి.

# నవంబర్ 16వ తేదీ చెందోడులో రక్తదాన శిబిరం



**కోట నవంబర్ 14 (శ్రీ చక్ర):** కోట మండలం చెందోడు గ్రామంలో ఈనెల 16వ తేదీ ఆదివారం స్వర్గీయ ముప్పవరపు. వెంకటేశ్వరరావు,శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుందని ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలామోహన్ కృష్ణ తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా ఎం.వి.రావు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణానికి చెందిన మెడ్ ప్లస్ రక్తనిధి కేంద్రం ద్వారా రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలకు బ్లడ్ గ్రూప్ ను తెలియజేసే సర్టిఫికెట్ తో పాటు ఒక ఫ్లాస్కో బహుమతిగా ఇవ్వబడుతుందని,అదేవిధంగా ఆరోగ్యకరమైన పండ్ల రసం కూడా ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రక్తదాన శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చెందోడు గ్రామంలో నీ స్థానిక పాఠశాల ఆవరణలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని,రక్తదాతలు 18 సంవత్సరాలు పైబడి ఉన్నవారు 50 కేజీ లు బరువు కలిగిన వారు, ఆరోగ్యవంతులుగా ఉన్నవారు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని లీలా మోహన్ కృష్ణ కోరారు. స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు 18వ వర్ధంతి సందర్భంగా నిరంతరం సేవా కార్యక్రమాలను ఎంవి రావు ఫౌండేషన్ నిర్వహిస్తుందని దానికి సహకరిస్తున్న సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ చైర్మన్ అభినందనలు తెలిపారు. తమ ఫౌండేషన్ స్వచ్ఛందంగా ఎవరి ఆర్థిక సహాయం తీసుకోకుండానే నేటికీ పదివేల 505 సేవా కార్యక్రమాలు నిర్వహించి నెల్లూరు,తిరుపతి జిల్లాల వ్యాప్తంగా ఫౌండేషన్ వ్యాప్తి చెందిందని,ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేయడంలో తెలంగాణ,ఆంధ్రరాష్ట్ర లలో గుర్తింపు అందుకుందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారి రక్తాన్ని ఇవ్వడమే కాక మరొకరిని కూడా ప్రోత్సహించాలని రక్త దాతలుగా మార్చాలని,గ్రామీణ ప్రాంతాలలో యువకులను ప్రేరేపించి రక్తదానం చేయించి ఆపదలో ఉన్న వారిని రక్షించే బాధ్యత ఎం.వి రావు ఫౌండేషన్ తీసుకుందన్నారు. రక్తదానం చేయించడమే కాదు అవసరమైన సమయాలలో ఎవరు ఫోను చేసి రక్తం,రక్త కణాలు కావాలనుకున్న వారికి వెంటనే స్పందించి రక్తం అందించడమే ఎంవీ రావు ఫౌండేషన్ సంకల్పమని చైర్మన్ లీలా.మోహన్ కృష్ణ తెలిపారు.

# తల్లిదండ్రులు, నానమ్మ తాతయ్య(జేజి)ల చేతులతో బాలలకు ప్రశంసాపత్రాలు

## ఏపీ దాస్ ఆధ్వర్యంలో ఇంటిలోనే బాలల దినోత్సవ వేడుకలు


## పిల్లలను ప్రోత్సహించేందుకు సరికొత్త పోకడ

**వరదయ్యపాలెం,నవంబరు 14(శ్రీచక్ర):** బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలను ప్రోత్సహించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం (ఏపీ దాస్) వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో, కుటుంబాల్లోనే బాలల ప్రతిభను వెలికితీయడానికి, వారి అభిరుచులు% అభివృద్ధికి ఊతం ఇవ్వడానికి, తల్లిదండ్రులు, నానమ్మ తాతయ్య(జేజి) మరియు అమ్మమ్మ–తాతయ్య ల చేతులతోనే ప్రశంసాపత్రాలు అందజేయడం సరికొత్త సంప్రదాయంగా ఏపీ దాస్ చేపట్టింది.ఈ సందర్భంగా పిల్లలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. తమ పిల్లల శ్రద్ధ%–%ప్రయత్నాలకు లభించిన ఈ గౌరవం కుటుంబ సభ్యుల్లో కూడా హర్షం నింపింది."ప్రస్తుత పరిస్థితుల్లో మన బిడ్డలను మనమే ప్రోత్సహించాలి.పిల్లల చిన్న ప్రయత్నానికైనా కుటుంబం నుంచి వచ్చే అభినందన వాళ్ల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుంది," అని ఏపీదాస్ కన్వీనర్ గుత్తి త్యాగరాజు తెలిపారు.తిరుపతి జిల్లా,బి ఎన్ కండ్రిగ తలారివెట్టు గ్రామానికి చెందిన కన్నా వెంకటేష్ కుటుంబాన్ని ప్రత్యేకంగా అభినందించిన ఏపీ దాస్ ప్రతినిధులు, పిల్లల ప్రతిభను గుర్తించి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రోత్సహించడానికి సంఘం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.సమాజంలో పిల్లల అభివృద్ధికి కుటుంబం నుంచి వచ్చే ఇలాంటి ఉత్సాహపూరిత కార్యక్రమాలు శుభపరిణామాలని పలువురు అభిప్రాయపడ్డారు.



# భవన క్రమబద్ధీకరణకు సదవకాశం






## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## బీపీఎస్, ఎల్ఆర్యస్‌లను సమర్థవంతంగా అమలుపరచాలి

## అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం

**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ పథకాల సదవకాశాన్ని కర్నూలు నగర పరిధిలో పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో సమర్థవంతంగా అమలుపరచాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పట్టణ ప్రణాళిక సిబ్బందికి ఆదేశించారు. శుక్రవారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించి, పలువురు ప్రజల నుండి అనుమతుల అర్జీలు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ప్లానింగ్ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతి లేకుండా నిర్మించిన భవనాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం ఇచ్చిన నేపథ్యంలో బీపీఎస్, ఎల్ఆర్యస్ పథకాలను నిర్మాణదారులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి, అక్రమ కట్టడాలు, అనుమతికి విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని చెప్పారు. వచ్చే ఏడాది జనవరి 23 నాటికి ఎల్ఆర్ఎస్, మార్చి చివరి వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, ఆలోపు క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ ప్రతిరోజూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. బిపిఎస్ పథకానికి 120 రోజుల్లోగా %షషి.ఎజూం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్లు (ఎల్టీపీ) దరఖాస్తు ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ తెలిపారు. జనవరి 1ల 1986 నుండి ఈ ఏడాది ఆగస్టు 31 లోపు జరిగిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ బీపీఎస్ పథకం వర్తిస్తుందన్నారు. 60 గజాల్లోపు (జీ1) నివాస భవనాలకు బీపీఎస్ వర్తించదని, 1997 డిసెంబర్ 31కి ముందు నిర్మాణాలకు పీనలైజేషన్ రుసుముల్లో 25% రాయితీ, నోటిఫైడ్ మురికివాడల్లో 50% రాయితీ ఉంటుందని వివరించారు. ఇందుకు యాజమాన్య హక్కు పత్రం, ఎన్కంబరెన్స్, మార్కెట్ విలువ సర్టిఫికెట్, అనుమతి ప్లాన్, భవనం పూర్తి చూపించే రెండు తాజా ఫొటోలు, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాల డ్రాయింగ్లు అవసరమని చెప్పారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల విషయంలో బిల్ట్అప్ ఏరియా, సైట్ ప్లాన్, ఇండెమ్నిటీ బాండ్, రోడ్డు విస్తరణ సమ్మతి పత్రం, లైసెన్స్ కలిగిన స్ట్రక్చరల్ ఇంజినీర్ ఇచ్చే నిర్మాణ స్థిరత్వ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని తెలిపారు. ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలు, వివాదాస్పద యాజమాన్యభూములు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించిన భవనాలు, తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ వై.వి. రమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి లో యుటిఎఫ్ మండల సభ



**జీలుగుమిల్లి నవంబర్ 14 (శ్రీ చక్ర):** మండల వ్యాప్తంగా యూటిఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రామన్న పాలెం పాఠశాల ఆవరణ లో యూటిఎఫ్ మండల మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు మండల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా యూటిఎఫ్ సంఘాన్ని బలోపేతం చేయాలని అన్నారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి సంఘం తరపున గట్టి పోరాటం చేయాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రెసిడెంట్ గా మడకం. పోశమ్మ, సెక్రటరీ గా నూతి చెన్నారావు, అసోసియేషన్ అధ్యక్షులు గా ఆర్. సోమేశ్వరరావు, పైదా వెంకటలక్ష్మి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం వి శ్యామ్ బాబు, జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, ప్రధానోపాధ్యాయులు ఏం. వెంకటేష్, కె. వెంకటేశ్వరరావు తదితర యూటీఎఫ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తేలు కాటుతో విద్యార్థిని మృతి



**ఎమ్మిగనూరు, నవంబర్, 14 (శ్రీ చక్ర):-** ఎమ్మిగనూరు మండల పరిధిలోని దైవందిన్నె గ్రామంలో కురువ సరస్వతి(13) సంవత్సరాల విద్యార్థిని తేలు కాటుతో మృతి చెందారు. కురువ శేఖర్,శకుంతలమ్మ లకు ముగ్గురు కూతురులు ఒక్క కొడుకు ఉన్నారు. పెద్ద కూతురు అయినా సరస్వతి బుధవారం పత్తి పొలంలో పనిచేస్తుండగా తేలు కాటుకు గురైనట్లు విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు గ్రామంలో చెట్టు పెట్టించారు. నొప్పి తగ్గకపోవడంతో గురువారం ఉదయం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో సరస్వతి ఎనిమిదవ తరగతి చదువుతుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి మట్టి ఖర్చులకు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. గ్రామ టిడిపి నాయకులు రామాంజనేయులు, రామచంద్ర, ఆంజనేయ, నాగేష్, కృష్ణ, వీఆర్వో వెంకటేశ్వర్లు, సుంకేసుల వెంకట్రాముడు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాటర్ బాడీస్ (నీటి వనరులు, చెరువులు)లో ఆక్రమణలు ఉండకూడదు

## జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్





**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** వాటర్ బాడీస్ (నీటి వనరులు, చెరువులు)లో ఆక్రమణలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నీటి వనరులు మరియు చెరువు ల ఆక్రమణ లకు సంబంధించి జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ బాడీస్ లో ఆక్రమణలు ఏమైనా జరిగినట్లయితే వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలు ఏమైనా జరుగుతున్నట్లయితే ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి, వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. ఆక్రమణ లకు సంబంధించి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశం లో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, డిపిఓ భాస్కర్ , కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు..

# రుణాలు, క్రెడిట్ కార్డ్ మోసాల వంటి సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** ఈ మధ్యకాలంలో కొన్ని మోసపూరిత వ్యక్తులు, బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీలు , తక్కువ వడ్డీకి లోన్స్ , క్రెడిట్ కార్డులు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నారని సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆన్లైన్ లింక్స్ , ఫోన్లో కాల్స్ లేదా సందేశాల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని అడుగుతారన్నారు. జీఎస్టీ చార్జెస్ వంటి పేర్లతో ముందుగా డబ్బు చెల్లించమని ఒత్తిడి చేస్తారన్నారు. డబ్బులు చెల్లించిన తర్వాత లోన్ లేదా క్రెడిట్ కార్డ్ ఇవ్వకుండా మోసాలు చేస్తారన్నారు. జిల్లా ఎస్పీ సూచనలు. అపరిచితులు ఫోన్లో, మెసేజ్ ద్వారా లేదా ఆన్లైన్ ద్వారా లోన్స్ , క్రెడిట్ కార్డ్స్ ఆఫర్స్ ఇస్తే నమ్మవద్దు. కొన్ని కంపెనీలు ముందుగా ప్రోసెసింగ్ ఫీజు, జీఎస్టీ , సర్వీస్ ఛార్జెస్ పేరుతో డబ్బు అడుగుతుంటే వారిని నిర్భయంగా తిరస్కరించండి. బ్యాంకు వెబ్సైట్ లేదా అప్లికేషన్ ద్వారా మాత్రమే లోన్, క్రెడిట్ కార్డ్ కోసం అప్లై చేయండి. ఎప్పుడూ మీ వ్యక్తిగత సమాచారాన్ని (ఓటిపి , పాస్‌వర్డ్, పిన్ ) ఎవరితోనూ పంచుకోకండి. ఎపికె ఫైల్స్ ఇన్ స్టాల్ చేయొద్దు, అపరిచిత లింక్స్ క్లిక్ చేయొద్దు.

# కోట లో ఘనంగా బాలల దినోత్సవం





**కోట నవంబర్ 14 (శ్రీ చక్ర) :** మండల పరిధిలోని అన్నీ ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలు ముందుగా నెహ్రూ చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలతో నివాళులు అర్పించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రూ యొక్క గొప్ప తనాన్ని కొనియాడారు. పలు పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో అలరించారు. క్విజ్, వ్యాసరచన,తదితర పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందజేసినట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారి దారా. మస్తానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్టల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు



**కోట నవంబర్ 14 (శ్రీ చక్ర):** మండల పరిధిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఎస్ సీ చైర్మన్ పి. మీనాక్షి సుందరి ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలు, బాల కార్మిక, విద్యా హక్కు చట్టాలు పై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. అంతేకాకుండా క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు పలు సూచనలు,సలహాలు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ ఎస్ సీ సభ్యులు, న్యాయ వాదులు ఏ. మోహన్,బాబు రెడ్డి, హాస్టల్ వార్డెన్ టీ. ఉషారాణి,ఎస్ పవన్ కుమార్ లు ఉన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ ఉండకూడదు

## పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించాలి

## పాఠశాలల్లో విద్య తో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి విద్యార్థులకు వివరించాలి

## విద్యకు సంబంధించిన అన్ని అంశాల్లో జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** పాఠశాలల్లో విద్యార్థులు డ్రాపౌట్స్ ఉండకూడదని, పిల్లల్ని వలసలకు తీసుకువెళ్ళే తల్లిదండ్రులతో మాట్లాడి డ్రాపౌట్స్ కాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మండల విద్యా శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలో తల్లిదండ్రులు విద్యార్థులను కూడా తమతో తీసుకెళ్ళకుండా తలిదండ్రులతో సమావేశాలు ఏర్పాటుచేసి, విద్యార్థులు ఇక్కడే ఉండేలా ఒప్పించాలని విద్యా శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో 76 సీజనల్ హాస్టల్ లను ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైతే విద్యార్థులను ఇతర హాస్టళ్లలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో 8 వ తరగతి నుండి 10 వ తరగతి లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య తో పాటు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించాలని ఉపాధ్యాయులకు చెప్పాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లాలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు ఎక్కువగా నమోదవుతున్నాయని, ఇందువల్ల తల్లులు అనారోగ్యం పాలు కావడం, శిశువులుమరణించడం, ఒక్కోసారి తల్లులు కూడా మరణించడం జరుగుతుందని, ఇలాంటి విషయాలన్నీ పిల్లలకు చెప్పడం వల్ల వారు బాల్య వివాహాలు చేసుకోవడానికి నిరాకరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు. ప్రతి పాఠశాలలో ఒక మహిళ టీచర్ను ఈ అంశానికి సంబంధించి నోడల్ ఆఫీసర్ గా నియమించి, విద్యార్థులకు బాల్య వివాహాలు చేస్తే సమాచారం అందించి, వాటిని ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈఓను ఆదేశించారు. బాల్యవివాహాలతో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తడి చెత్త పొడి చెత్తను వేరు చేయడం, హైజీన్ పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి విషయాలు కూడా తెలియజేసి పిల్లలలో మంచి అలవాట్లు వచ్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతా శాతాన్ని సాధించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఈవో లను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహించాలని, స్టడీ అవర్స్ లో విద్యార్థులకు స్నాక్స్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. మ్యాథ్స్, ఇంగ్లీష్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈరోజు రెండు సబ్జెక్టులలో మంచి పునాదులు వేయడం వల్ల విద్యార్థులు పైకి వస్తారని తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి పిల్లలకు మంచి రుచి కలిగిన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. తాగునీరు అన్ని స్కూళ్ళలో ఉందాఅని కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని పాఠశాలల్లో తాగునీరు లేదని, ఆర్వో ప్లాంట్స్ పనిచేయడం లేదని, గ్రామం నుండి పైప్ లైన్ వేస్తే బాగుంటుందని, ఎంఈఓ లు కలెక్టర్కు సూచించగా, వెంటనే డిపిఓ ను పిలిపించి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి, విలేజ్ అవుట్ లెట్ నుంచి స్కూల్స్ కు పైప్ లైన్ 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్స్ కు సంబంధించి స్వచ్ఛభారత్ మిషన్ కింద పాఠశాలల్లో 17 కోట్లతో ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు పంపామని కలెక్టర్ తెలిపారు ..దేవనకొండ పాఠశాలలో పెచ్చులూడిపోయిన సంఘటనను ప్రస్తావిస్తూ, పిల్లలకు ప్రమాదాలు జరిగితే ఎలా అంటూ, అలా శిథిలమైన భవనాల్లో తరగతులు నిర్వహించవద్దని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి క్వాలిఫికేషన్ ఉన్న టీచర్లు ఉన్నారని, విద్యాబోధన కూడా అలాగే ఉండాలని కలెక్టర్ సూచించారు.. జిల్లా విద్యకు సంబంధించిన అన్ని అంశాల్లో ముందుండాలని, కర్నూలు జిల్లా ఎంఈవోలు ద బెస్ట్ అనిపించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్యార్థులకు విద్యాబోధన అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కడా తక్కువగా ఉండకూడదని, సమాజంలో వారు ఉన్నత స్థానాలు చేరుకునేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో డిఇఓ శామ్యూల్ పాల్, డిప్యూటీ డీఈవోలు రాజేంద్రప్రసాద్, వెంకటరమణారెడ్డి ఎంఈవోలు పాల్గొన్నారు.

# హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## టీనేజ్ ప్రెగ్నెన్సీ లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు, నవంబర్ 14 (శ్రీచక్ర):** హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో పిహెచ్సీ, యుపిహెచ్సీ లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్య సిబ్బందిని హెచ్చరించారు.. శుక్రవారం కలెక్టరేట్ నుండి వివిధ వైద్య, ఆరోగ్య అంశాలపై మెడికల్ ఆఫీసర్ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిహెచ్సి, లక్ష్మణ్ పేట, ఎమ్మిగనూరు, యుపిహెచ్సి హనుమాన్ నగర్, ఆదోని, యుపిహెచ్సి ఇందిరానగర్, ఆదోని హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను బాగా గుర్తించారని, మిగిలిన యుపిహెచ్సి, పిహెచ్సి కేంద్రాలు హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో కొంచెం వెనుకబడి ఉన్నారన్నారు.. హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించకపోతే సకాలంలో సేవలు అందక ప్రసూతి, శిశు మరణాలకు దారి తీసే అవకాశం ఉంటుందన్నారు.. హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు.. హై రిస్క్ ప్రెగ్నెన్సీ లను గుర్తించేందుకు అవసరమైతే ఆశా వర్కర్లకు, ఏ ఎన్ ఎం లను శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. గర్భవతులను రిజిస్టర్ చేయడం లో కోసిగి, పెద్ద తుంబళం, నందవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు బాగుందని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ లను, ఏ ఎన్ ఎం లను అభినందించారు.. ఇదే రీతిలో మిగిలిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కూడా గర్భవతులను రిజిస్టర్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. గర్భవతులను మొదటి ట్రైమెస్టర్ లో రిజిస్టర్ చేయడంలో పుచ్చకాయలమాడ, యూపీహెచ్సి ఎర్రబురుజు కేంద్రాలు వెనుకబడి ఉన్నాయని, గర్భవతులను మొదటి ట్రైమెస్టర్ లో రిజిస్టర్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలకు అందించే యాంటీ-నేటల్ కేర్ (ఎన్సీ ) సేవలు తప్పనిసరిగా 100 శాతం పురోగతితో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.. ప్రతి గర్భిణీ స్త్రీని నమోదు చేసి, నిర్ణీత కాలపట్టిక ప్రకారం ఆరోగ్య పరీక్షలు, అవసరమైన రక్త పరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, బీపీ, బరువు, టీకాలు, పోషకాహారానికి సంబంధించిన సేవలు సమయానికి అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ముఖ్యంగా 8, 9, 10 వ తరగతి డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఏమి చేస్తున్నారు అని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ డి ఈ ఓ ను ఆదేశించారు.. అదే విధంగా 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు పాఠశాలల్లో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. కోసిగి లాంటి పిహెచ్సి లో ప్రసవాలు ఎక్కువగా జరుగుతుంటే, కృష్ణగిరి, తుగ్గలి, పోలకల్, మొలగవల్లి, నన్నూరు లాంటి పిహెచ్సి లలో నెలకు 2 లేదా 3 ప్రసవాలు జరగడం ఏంటని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ లను ప్రశ్నించారు.. వైద్యులు బాగా స్పందించి, కేర్ తీసుకుంటే ప్రసవాల శాతం ఎక్కువగా పెరిగే అవకాశం ఉంటుందని, అలా చేసి, పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ, డయేరియా తదితర కేసులు ఎక్కడైనా నమోదైనట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇవ్వకుండా దాచినట్లయితే సమాజానికి తీవ్ర పరిణామాలకు దారి తీసే అవకాశం ఉంటుందన్నారు.. డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల పై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ మలేరియా అధికారిని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న టిబి వ్యాధి గ్రస్తులకు 21 లక్షల రూపాయల విలువ చేసే న్యూట్రిషన్ కిట్లు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవి పాజిటివ్ పేషెంట్ కి ఏదైనా వైద్యశాలలో ట్రీట్మెంట్ సరిగ్గా ఇవ్వకపోయినా, నిర్లక్ష్యం వహించినా, ట్రీట్మెంట్ చేయకుండా వెనక్కు పంపించినా ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలో వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా, వాటిని వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేసే విధంగా ఒక వాట్సాప్ గ్రూప్ హెచ్ఐవి పాజిటివ్ పేషెంట్ లతో ఏర్పాటు చేయాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.. సమస్యలు ఏమైనా ఉంటే తానే స్వయంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టి నరసమ్మ, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ లు, తదితరులు పాల్గొన్నారు..

# నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్,



**ఎమ్మిగనూరు, నవంబర్, 14 (శ్రీ చక్ర):-** ఎమ్మిగనూరు పట్టణంలోని నవోదయ కోచింగ్ సెంటర్లపై విచారణ జరిపి నెలలు గడుస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఉదయ్ శేఖర్, కాజా,కృష్ణ,అఫ్రిది, రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్నటువంటి నవోదయ కోచింగ్ సెంటర్లపై డీఈవో శామ్యూల్ పాల్ విచారణ జరిపి నెలలు గడుస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ సీట్లు తెప్పిస్తామని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు, వేలు డబ్బులను వసూలు చేస్తున్నటువంటి ఇలాంటి నవోదయ కోచింగ్ సెంటర్ లను ఎందుకు సిజ్ చేయడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించడం లేదని విద్యార్థులు తల్లిదండ్రుల నుండి వేలకు, వేలు డబ్బులను అక్రమంగా వసూలు చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేయడంలో ఎలాంటి సందేహం లేదని పలు విద్యార్థి సంఘాల నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేసిన కూడా ఎందుకు పట్టించుకోవడంలేదని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అలాంటి కోచింగ్ సెంటర్లను రద్దు పరచి, సీజ్ చేయాలని చాలామంది విద్యార్థుల జీవితాలను కాపాడాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

# భాష్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు







**ఎమ్మిగనూరు,నవంబర్, 14 (శ్రీ చక్ర):-** పట్టంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ , రాయలసీమ 5 జెడ్ ఈఓ మాచాని కవితల ఆదేశాల మేరకు భాష్యం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెడ్ఈఓ మాచాని కవిత మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకునే సందర్భంగా పిల్లలను ఉద్దేశిస్తూ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు జెడ్ ఇ ఓ కవిత, ప్రిన్సిపల్ నాగరాజ్, విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో పాఠశాల హెచ్ఎం.అనురాధ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఎముకల నుంచి టక్ టక్‌మని శబ్దం వస్తుందా.. ఇదే కారణం.. ఈ ఫుడ్స్ మానేయకుంటే డేంజరే!



కూర్చున్నా, లేచినా కాస్త కదిలినా ఒంట్లోని ఎముకల నుంచి టక్ టక్ మనే క్రాక్ అవుతున్న శబ్ధం వస్తుంటుంది. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటుంటారు. కానీ ఇది త్వరలోనే మీరు అనారోగ్యం బారిన పడబోతున్నారని తెలిపే సంకేతం. ఒంట్లో వాతం ఎక్కువైతే ఎముకల నుంచి ఇలాంటి శబ్ధం వస్తుంటుంది. అంతేకాదు అధిక వాతం వల్ల కలిగే సమస్యలు, అవి కీళ్ళ నొప్పులు, ఎముకల రాపిడి వంటివి, రోజువారీ జీవితాన్ని ఇబ్బందికరం చేస్తాయి. ఇలాంటి సమస్యలున్న వారు రాత్రి భోజనాన్ని త్వరగా పూర్తి చేయడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ అలవాటు శరీరానికి ఆహారాన్ని సరిగా జీర్ణం చేసుకునేందుకు తగిన సమయాన్ని అందిస్తుంది. వాతం ఉన్నవారు రాత్రి భోజనాన్ని ముందుగానే చేయడం మంచిది. ఇది జీర్ణవ్యవస్థకు ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేసేందుకు తగిన సమయాన్ని ఇస్తుంది. కడుపులో ఆహారం చేరడం, జీర్ణం కావడం, పోషకాలను శోషించడం వంటి ప్రక్రియలను సులభతరం చేస్తుంది. అలాగే, రాత్రి భోజనం తర్వాత మరుసటి రోజు ఉదయం అల్పాహారం వరకు ఎక్కువ సమయం లభించడం వల్ల జీర్ణవ్యవస్థ స్వీయ-మరమ్మత్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు తగ్గి, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల

రాత్రి త్వరగా భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. భోజనం, నిద్ర మధ్య కనీసం మూడు గంటల వ్యవధి ఉండటం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకుని విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ ప్రక్రియ నిద్రను భంగం చేసి, నిద్రలేమి సమస్యను తెచ్చిపెడుతుంది. కాబట్టి, గాఢ నిద్ర కోసం రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 లేదా 8 గంటలలోపు పూర్తి చేయడం మంచిది.

### వాత సమస్యలు

శరీరంలో వాతం అధికంగా ఉన్నప్పుడు కీళ్ళ నొప్పులు, ఎముకల నుండి శబ్దాలు, మోకాళ్ళలో జిగురు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు ఎముకల రాపిడికి దారితీసి తీవ్ర నొప్పిని కలిగిస్తాయి. అధిక వాతం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి సహజమైన చిట్కా ఒకటి ఉంది, దీనిని 15 రోజుల పాటు క్రమం తప్పకుండా అనుసరిస్తే గణనీయమైన ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### కడుపు ఉబ్బరం

వాతం జీర్ణవ్యవస్థలో చిక్కుకోవడం వల్ల కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఇది కడుపులో బరువుగా, ఉబ్బిన భావనను కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో, కడుపు పరిమాణం పెరిగినట్లు కనిపిస్తుంది, దీనిని డిస్టెన్షన్ అంటారు. ఇది ఇరిటబుల్ బౌల్ సింగ్రోమ్ (%×దీూ%) వంటి జీర్ణ సమస్యల వల్ల తీవ్రమవుతుంది.

### వాత నొప్పులకు సహజ చిట్కా

సొంఠి 50 గ్రాములు, మెంతులు 50 గ్రాములు, వాము 50 గ్రాములు తీసుకుని, వీటిని కలిపి మెత్తని పొడిగా చేయాలి. ఈ పొడిని రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టీస్పూన్ కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె లేదా బెల్లం పొడి జోడించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం జోడించకుండా, తేనెను మితంగా ఉపయోగించడం లేదా సాదా పొడిని తీసుకోవడం మంచిది. ఈ చిట్కా కీళ్ళ నొప్పులు, వాత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### వాతం పెంచే ఆహారాలు

### అధిక ఫైబర్ ఆహారాలు

బీన్స్, బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ఆస్పరాగస్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. ఇవి రాఫినోస్ అనే కాంప్లెక్స్ షుగర్‌ను కలిగి ఉంటాయి, ఇది చిన్న ప్రేగులలో జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవుతుంది, ఫలితంగా హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వాయువులు ఏర్పడతాయి.

### లాక్టోస్ కలిగిన ఆహారాలు

పాలు, జున్ను, ఐస్‌క్రీమ్ వంటి డైరీ ఉత్పత్తులలో లాక్టోస్ ఉంటుంది. లాక్టేస్ ఎంజైమ్ లోపం ఉన్నవారిలో (లాక్టోస్ అసహనం) ఈ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. లాక్టోస్ జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా ఫెర్మెంట్ అవుతుంది, దీనివల్ల వాతం ఏర్పడుతుంది.

### ఫ్రక్టోస్, సార్బిటాల్ కలిగిన ఆహారాలు

ఆపిల్, పీచ్, బనానా, రైసిన్స్ వంటి పండ్లలో ఫ్రక్టోస్, సార్బిటాల్ అనే సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి కొందరిలో జీర్ణం కాక వాతాన్ని పెంచుతాయి. సార్బిటాల్ చక్కెర రహిత గమ్, క్యాండీలలో కూడా ఉంటుంది, ఇది పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతుంది.

### కార్బోనేటెడ్ పానీయాలు

సోడా, బీర్, స్పార్క్లింగ్ వాటర్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు గాలిని జీర్ణవ్యవస్థలోకి పంపుతాయి, దీనివల్ల త్రేన్పులు, ఉబ్బరం పెరుగుతాయి. ఈ పానీయాలు అధిక గాలిని మింగడానికి కూడా కారణమవుతాయి.

### గ్లూటెన్ కలిగిన ఆహారాలు

గోధుమలు, బార్లీ, రై వంటి గ్లూటెన్ కలిగిన ధాన్యాలు సెలియాక్ వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారిలో వాతాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతాయి.


# కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే

కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.



అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

## జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వు జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వు చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వు ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వు ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వు ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వు జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వు జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

## పాలబువ్వ మీకూ ఇష్టమా..? ఇకపై తినే ముందు ఈ విషయం గుర్తుంచుకోండి..



మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.

### పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

### కొత్త బాస్ ఎవరో తెలుసా..?

### ఎవరికి మంచిది కాదు?

పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఉదయం పరగడుపున ఈ నీళ్లు తాగితే బరువు తొందరగా తగ్గుతారు..!



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరంలో ఉన్న కొవ్వు, విష పదార్థాలను త్వరగా కరిగించడంలో సహాయపడతాయి. మరోవైపు తేనె తాగితే శరీరం వెంటనే శక్తివంతం అవుతుంది. ఈ రెండు పదార్థాలు కలిపి తాగడం వల్ల జీవక్రియలు వేగంగా జరిగి శరీరంలోని వాడిన కేలరీలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగడం ప్రారంభిస్తే.. వారు త్వరగా ఫలితాలు గమనిస్తారు. ఇది రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో చెడు కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే.. శరీరంలో ఉన్న అన్ని విష పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. దీని వల్ల శరీరం శుభ్రంగా ఉంటూ.. ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగడం కూడా చాలా ప్రయోజనకరమైనది. వేడి నీటిలో ఈ రెండు పదార్థాలను కలిపి తాగడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది. అలాగే వేడి నీటిలో కలిపి తాగడం వల్ల డీటాక్స్ విధానం మరింత బాగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. నిమ్మ తేనె నీటిని ఏ సమయమైనా తాగవచ్చు. అయితే ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ఉదయం తీసుకున్నప్పుడు శరీరంలో డిటాక్స్ విధానం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే ఈ నీరు మధ్యాహ్నం లేదా రాత్రి కూడా తాగవచ్చు. ఇది శరీరానికి శక్తినిస్తుంది.. రాత్రిపూట ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిమ్మ తేనె నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనది అయినప్పటికీ.. దాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ సమస్యలు ఏర్పడవచ్చు. కాబట్టి దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. రోజులో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఈ నీరు తాగడం సరిపోతుంది.

## ఫ్రిజ్ లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా అయితే ఇది మీ కోసమే



ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి. మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి. ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

## పొడవైన జుట్టు సీక్రెట రోజ్ వాటర్ ఇలా రాస్తే ఒక్క వెంట్రుక కూడా రాలదు  జుట్టు పెరుగుతూనే ఉంటుంది



ఇప్పటి వరకు మీరు రోజ్ వాటర్‌ని చర్మ సౌందర్యం కోసం మాత్రమే వాడి ఉంటారు. కానీ.. రోజ్ వాటర్‌ని కేశ సౌందర్యం కోసం వాడుకోవచ్చునని మీకు తెలుసా..? రోజ్ వాటర్ లో కొన్ని పదార్థాలను కలిపి రాస్తే కచ్చితంగా జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ వాడితే జుట్టు రాలడం సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. అయితే, జుట్టు సంరక్షణ కోసం రోజ్ వాటర్‌ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం... రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, బి3, సి , విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జుట్టుకు రోజ్ వాటర్ అప్లై చేయటం వల్ల సహజ మెరుపును అందిస్తుంది. వెంట్రుకలను మృదువుగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని అరికట్టి, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రోజ్ వాటర్ కుదుళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని టైట్‌గా మారుస్తుంది. అధిక నూనెను గ్రహించేస్తుంది. అంతేకాదు రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కుదుళ్ల దురదను తగ్గించేస్తుంది. చుండ్రుతో చికాకు కూడా ఉండదు. రోజ్ వాటర్ జుట్టుకు ఉపయోగించడం వల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్య కూడా తగ్గుతుంది. జుట్టు రాలే సమస్యను కూడా రోజ్ వాటర్ తగ్గిస్తుంది. ఇందులో కుదుళ్ల ఆరోగ్యానికి తోడ్పడే గుణాలు ఉంటాయి. రోజ్ వాటర్‌ని తలకు అప్లై చేయటం వల్ల ఇది తల చర్మాన్ని శుభ్రపరిస్తుంది. జుట్టుకు తగిన తేమను అందిస్తుంది. ఇందుకోసం తలచర్మానికి రోజ్‌వాటర్ నేరుగా అప్లై చేయవచ్చు అంటున్నారు నిపుణులు. తలంతటికీ రోజ్ వాటర్ అప్లై చేసిన తరువాత రెండు, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల తలలో రక్త ప్రసరణను మెరుగుపరచి జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తలను కిందికి వంచి రోజ్ వాటర్‌తో తలచర్మాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల రక్తప్రసరణను వేగంగా పెంచుతుంది. ఇందుకోసం మీ తలకు సరిపడా రోజ్ వాటర్, ఆలివ్ ఆయిల్ లేదంటే కొబ్బరినూనె కలిపి హెయిర్ మాస్క్‌గా అప్లై చేసుకోవాలి. స్మూత్‌గా మాసాజ్ చేసుకుని 30 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తరువాత తేలిక పాటి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే మీ జుట్టు మృదువుగా మెరిసేలా చేస్తుంది.

శ్రీచక్ర





# జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. గ్లామర్ పాత్రలకే పరిమితమైన జాన్వీ ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. జాన్వీ ఆశలన్నీ పెద్ది పైనే! దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ చికిరి సాంగ్ తో ఆకట్టుకున్న జాన్వీ అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.

# గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న

అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు.



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెండ్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ లోనే గ్రాండ్ గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేడుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్ లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్ లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్ లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %గూంజవతీఅంవవవత్% ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్ ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్ లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్ గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్ గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?

రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4 (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది. %గూశ్రీంశీ =ఘుం% - హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.


# డే 1 రికార్డ్.. అఖండ 2 కొట్టగలదా?

2025 బాక్సాఫీస్ ప్రయాణం దాదాపు ఎండింగ్ కి వచ్చేసింది. ఈ ఏడాది చాలా భారీ సినిమాలు, భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చాయి. కొన్ని హిట్టయ్యాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి. కానీ, "ఓపెనింగ్ డే మానియా" అంటే ఏంటో చూపించింది మాత్రం రెండే రెండు సినిమాలు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర "డే 1" వంద కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఇప్పుడు కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. ఈ ఏడాది ఆ ఫీట్‌ను అందుకున్నవి రెండే సినిమాలు. ఈ లిస్ట్‌లో మొదటిది, కోలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో విడుదలకు ముందు ఉన్న హైప్, రజనీ స్టైల్ కలిసి.. ఆ సినిమాకు మొదటి రోజు 100 కోట్లకు పైగా ఓపెనింగ్ తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత సినిమా ఫ్లాప్ అయినా, ఓపెనింగ్ మాత్రం రికార్డే. ఇక రెండోది, టాలీవుడ్ నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ'. పవన్ మానియాకు, సుజీత్ స్టైలిష్ టేకింగ్ తోడవ్వడంతో 'ఓజీ' కూడా ఫస్ట్ డే 100 కోట్ల క్లబ్‌లో ఈజీగా అడుగుపెట్టింది. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ఇప్పుడు, 2025 ముగింపులో అందరి కళ్లూ ఒకే ఒక్క సినిమాపై పడ్డాయి. డిసెంబర్ 5న రాబోతున్న 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్, బాలకృష్ణ బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ప్రశ్న ఇప్పుడు సినిమా హిట్టా ఫ్లాపా అని కాదు.. 'అఖండ 2' ఈ 100 కోట్ల ఓపెనింగ్ క్లబ్‌లో మూడో సినిమాగా నిలవగలదా? అనేది అసలు పాయింట్. 'అఖండ 2'కు ఉన్న పాజిటివ్ వైబ్స్ మామూలుగా లేవు. ఇది ఒక నార్మల్ సీక్వెల్ కాదు. బాలయ్య 'అఘోరా' గెటప్‌కు ఉన్న క్రేజ్, బోయపాటి మార్క్ 'పూనకాలు' తెప్పించే ఎలివేషన్స్, దానికి తోడు థమన్ మ్యూజిక్.. ఈ కాంబోకు తిరుగులేదు. ఫస్ట్ సింగిల్ "అఖండ తాండవం" కోసం ఏకంగా శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌ను దించడం చూస్తే, థమన్ ఏ రేంజ్‌లో ప్లాన్ చేశాడో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి అయితే, 100 కోట్ల ఓపెనింగ్ అనేది మాటలు కాదు. దానికి కేవలం తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు బద్దలు కొడితే సరిపోదు. పాన్‌ఇండియా రేంజ్‌లో, ముఖ్యంగా హిందీ, తమిళ, కన్నడ మార్కెట్లలో కూడా ఒకేసారి భారీ ఓపెనింగ్ రావాలి. 'అఖండ' మొదటి భాగం తెలుగులో ఇండస్ట్రీ హిట్ రేంజ్ ఆడినా, దాని ఫస్ట్ డే వరల్డ్‌వైడ్ కలెక్షన్ 100 కోట్లు దాటలేదు. ఇప్పుడు సీక్వెల్, మొదటి భాగం కంటే 5 రెట్లు పెద్ద ఓపెనింగ్ తెస్తేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. 'కూలీ'కి రజనీన్ లోకేష్ కాంబో, 'ఓజీ'కి పవన్ సుజీత్ క్రేజ్ వర్కవుట్ అయ్యాయి. మరి, బాలయ్య బోయపాటి అనే బ్రాండ్.. ఆ ఇద్దరు సూపర్ స్టార్ల ఓపెనింగ్ డే రికార్డును అందుకునేంత పవర్ చూపిస్తుందా? అనేది పూర్తిగా ట్రైలర్ క్రియేట్ చేయబోయే హైప్ మీదే ఆధారపడి ఉంది. ట్రైలర్ గనుక 'అఖండ 1'కి మించి "జాతర" మోడ్‌లో ఉంటే, ఈ రికార్డును కొట్టడం అసాధ్యమేమీ కాకపోవచ్చు.



# సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శకనిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ్.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్ ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్ లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్ లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేదు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్ ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశం గా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్ గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరి దీనిపై ఇటు ఆడియన్స్ లో అటు అభిమానులలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను అలరించబోతున్నారు.



మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

# రేసు గుర్రం' నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. భాజపా ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ డాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భాజపా తరపున స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. %గూశ్రీంశీ =ఘుం% - ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్టు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నాలుగు రోజుల క్రితం తనకు 7904161800 నంబర్ నుంచి ఫోన్ కాల్ లో వచ్చిన బెదిరింపు వివరాలను ప్రవీణ్ శాస్త్రి వివరించారు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఈసారి మోడీ - యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటా నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. తాజా బెదిరింపును అనుసరించి రవికిషన్ తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాడని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడికి ఉన్న ప్రమాదం దృష్ట్యా పోలీసులు భద్రత పెంచాలని కోరుతున్నారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %గూంజవతీఅంవవవత్% ఎంపీ రవి కిషన్ ప్రస్తుతం ప్రజా జీవితంలో చాలా చురుగ్గా ఉన్నారని , బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ శాస్త్రి ప్రభుత్వానికి భద్రతను పెంచాలని లేఖ రాశారు. ఎంపీ రవికిషన్ అధికార పార్టీ భాజపా తరపున ప్రచార కార్యక్రమాలలో చాలా చురుగ్గా ఉన్నారు. అతడికి బెదిరింపులు రావడంతో భాజపా నేతల్లో ఆందోళన నెలకొంది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుండి వచ్చిన కాల్ ను అనుసరించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు, బెదిరింపు స్థాయిని అంచనా వేయడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ కలవబోతున్న స్టార్స్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇంతకుముందు సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ప్రముఖ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని దారుణంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. సల్మాన్‌ని అతడి కుటుంబాన్ని చంపేస్తామని పదే పదే హెచ్చరికలు పంపుతున్నాడు. ఇప్పుడు మరో నటుడు రవికిషన్ కి గ్యాంగ్ స్టర్ నుంచి బెదిరింపులు రావడంతో సెలబ్రిటీ ప్రపంచం ఆందోళనలో ఉంది. పోలీసులు ప్రస్తుతం రవికిషన్ బెదిరింపుల మ్యాటర్ ని సీరియస్ గా తీసుకున్నారని సమాచారం.



EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD -500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD - 500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO : 8985586689, EMAIL : suryaveluguteIanganadesk@gmail.com, Web SITE : www.suryavelugu.com